
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం | 18 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08





## ఇళ్ల ప్రగతి దిశగా అడుగులు

**నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసుకోవాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు శుక్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 10 ఇండ్లు మంజూరు అయినట్లు, వాటి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భీమమ్మతో మాట్లాడారు.ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం ..మిగతా 2లో

## నిస్వార్థ కమ్యూనిస్ట్ యోధుడు



**ప్రజా పోరాట నేత కర్నాటి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం తొలి ఎమ్మెల్యే నిస్వార్థ కమ్యూనిస్ట్ యోధుడు ప్రజా పోరాట నాయకుడు కొందరు భౌతికంగా లేకున్నా ప్రజల మనసుల్లో ఉంటారు అలాంటి మహానుభావులలో ..మిగతా 2లో

## 72 గంటల్లో డబ్బులు జమ



**ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో జమ**

**రూ.25 వేల కోట్లతో ధాన్యం కొనుగోళ్లు**

**సన్న ధాన్యాన్ని పండించాలి**

**అత్యధిక ధాన్యం పండించే జిల్లాల్లో నల్గొండ 2 వది**

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

తిప్పర్తి, అక్షిత న్యూస్ : ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులను 72 గంటలు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం, కంకణాలపల్లి, అంతయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ..మిగతా 2లో



## కోతులు రాకుండా మెష్ పెట్టాలి

**ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్, అక్షిత బ్యూరో :** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన ..మిగతా 2లో

## బుగ్గజాతర అభివృద్ధికి కృషి



**బుగ్గరామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి నిధులు**

**ఆరుట్ల బుగ్గజాతర సమీక్షలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**మంచాల మండలంలో రూ. 175 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రైతులకు సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు**

2

## నిస్వార్థ కమ్యూనిస్ట్ యోధుడు

**మొదటి పేజీ తరువాయి...**

కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య ముందు వరుసలో ఉంటారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రములోని సిపిఐ కార్యాలయం వద్ద కర్నాటి కృష్ణయ్య 27 వ వర్ధంతి సభ ను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించి పార్టీ అరుణ పతాకాన్ని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. ఖమ్మం తొలి శాసన సభ్యులుగా పోటీ చేసినా కృష్ణయ్య పై ఆరుగురికి డిపాజిట్లు కూడా దక్కలేదు అని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా కోర్టులు నిర్వహించి ప్రజల పక్షాన పోరాడిన యోధుడని తెలిపారు.నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తున్నారని అప్పటి నిజాం ప్రభుత్వం కర్నాటి కృష్ణయ్యను పట్టిస్తే 10000/- బహుమతి ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన కుటుంబం కూడా ఆయన ఆశయా సాధనలోనే ముందుకు సాగుతుండటం అభినందనీయమని తెలిపారు. మహోన్నతుల మరణాలను జ్ఞాపకం చేసుకొని వారి ఆశయ సాధనాల కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు మచ్చా రఘుపతిరావు మచ్చా రేణుక కర్నాటి రవీందర్ కర్నాటి నళిని రాణి బీఆర్ఎస్ మండలం అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నాగు బండి శ్రీనివాసరావు కోటి సైదిరెడ్డి మరికంటి రేణుబాబు సిపిఎం మండల కార్యదర్శి కెవి రెడ్డి గుడవర్తి నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు యద్ద తిరుపతిరావు పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గజాతర అభివృద్ధికి కృషి

**ఆరుట్ల బుగ్గజాతర సమీక్షలో**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు శుక్రవారం రోజున మంచాల మండలంలోని ఎల్లమ్మతండా, బోడకొండ, ఆంబోత్ తండా, గ్రామాలతో పాటు ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద పర్యటించిన ఆయన రూ. 175 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బుగ్గజాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా భక్తులు పాల్గొనే బుగ్గజాతర ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, ఏసీపీ కేపీవీ రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుండెమోని జయమ్మమల్లేష్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, బుగ్గ రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి, ఎన్నిదుల సురేష్, దాసరమోని రమేష్, మానిపాటి వెంకటేష్, పంబాల బుగ్గరాములు, రావుల భాషయ్య, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, కావలి రమేష్, భరత్ రెడ్డి, కిషన్ నాయక్, దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 72 గంటల్లో డబ్బులు జమ

**మొదటి పేజీ తరువాయి...**



అన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకు గాను 25 వేల కోట్ల రూపాయలను క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్న బియ్యాన్ని ఎక్కువగా పండించాలన్నారు.నిజామాబాద్ జిల్లాలో 75% సన్న బియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్గొండ జిల్లాలో సైతం సన్నబియ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా ఆర్అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని, 4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామని త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు, గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు క్యాబినెట్ కూడ అనుమతించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రహదారి, రవాణా సౌకర్యం బాగున్నప్పుడే రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకు వెళ్ళేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 7 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు.

తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం లారీలకు జండా ఊపి ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం మిల్లులు తరలించడం, ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందుకుగాను ట్రాన్స్పోర్ట్ యజమానులు, లారీల యజమానులు సహకరించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా తరలి%శీ%చాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి , డిఎస్ఓ వెంకటేష్, పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ, డిసిఓ పత్యానాయక్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోతులు రాకుండా మెష్ పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**



నాణ్యతను పరిశీలించి, కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. కేజీబీవీలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తలుపులు, ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మతులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. కోతులు వస్తున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కోతులు రాకుండా వెంటనే మెష్ ఏర్పాటు చేయాలని డీఈ ను ఆదేశించారు. వారంలో ఒకరోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ దేగా నిర్ణయించి ఆరోజు పిల్లలతో అదే భాష రోజు మొత్తం మాట్లాడించాలని, దీనితో వారి పదకాబులరీ పెరుగుతుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి పట్టణ లక్ష్యాన్ని తెలుసుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమన్నా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వేయాలన్నారు. క్రీడల కొరకు వాలీబాల్ బాస్కెట్బాల్, ఖో ఖో కోర్టులు కావాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ రమేష్, టిఈడబ్ల్యూఐడిసి డిఈ అశోక్, జి ఈ సి ఓ ఫ్లోరెన్స్, ఎంఈఓ శ్రీదేవి స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల ప్రగతి దిశగా అడుగులు

**మొదటి పేజీ తరువాయి...**



చేసుకుంటున్నారు.ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు తెలుసుకున్నారు. ఇల్లు కంప్లీట్ అయిన శివరంజని లబ్ధిదారు ఇంటిని పరిశీలించారు. ఎక్కువ ఖర్చు చేయకుండా ప్రభుత్వ డిజైన్ ప్రకారం మంచిగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులను లబ్ధిదారులకు అందిస్తామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను అవగాహన కల్పించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయిలకొండ కోటను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కోటను పరిశీలించి నిర్మాణం గురించి తెలుసుకున్నారు.

కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎంపిడిఓ ధనుంజయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ




**వరంగల్, అక్షిత బ్యూరో:** యూత్ ఫర్ సేవ వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో హనుమకొండ మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎన్.ఎం.ఎం.ఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ లష్కర్ బజార్ లో శుక్ర వారం మండల విద్యాధికారి నెహ్రూ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అందించారు. ఈ సంద ర్భంగా ఎం,ఈ,ఓ మాట్లాడుతూ ఈ స్కాలర్షిప్ విజేతలకు వచ్చే నాలుగు సంవత్సరాలు అనగా 9,10 ఇంటర్మీడియట్ లో నెలకు వెయ్యి రూపాయల నాలుగు సంవత్సరాలకి 48000 రూపాయలు అందజేస్తారని తెలిపారు.కార్యక్రమం లో యూత్ ఫర్ సేవ వరంగల్ చాప్టర్ ఇంచార్జ్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఉచిత స్టడీ మెటీరియల్ తో పాటు ఆన్లైన్ కోచింగ్ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని కంప్యూటర్ ల్యాబ్స్, సైన్స్ లాబ్స్,లైబ్రరీ,కిచెన్ గార్డెన్, వాల్ పెయింటింగ్స్,స్కూల్ బ్యాగులు మొదలగు వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.




కార్యక్రమానికి అధ్యక్షతన వహించి వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని కోరారు. యూత్ ఫర్ సేవ ఉమ్మడి వరంగల్ జిల్లా అడ్వైజర్ కందగట్ల సురేశ్ మాట్లాడుతూ సంస్థ ద్వార ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయని ఈ అవకాశాన్ని అన్ని పాఠశాలలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం భాస్కర్ ఉపాధ్యా యులు ,మధుసూదన్, ఉమేష్ ఖన్నా, రాజిరెడ్డి, కృష్ణకుమారి,వెంకటేశ్వర్లు లక్ష్మణాచారి,పూర్ణచందర్, విద్యాసాగర్, సాత్విక్ పాల్గొన్నారు

# మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ షేక్ పేట కనకదుర్గమ్మ ఆలయంలో కార్తీక్ రెడ్డి పూజలు



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** జూబిలీహిల్స్ ప్రతిష్టాత్మ కమైన ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ ప్రచార పర్వంలో భాగం గా ముందు రాజేంద్రనగర్ నియోజక వర్గానికి చెందిన మణికొండ మునిసిపాలిటీ, జూబిలీహిల్స్ నీయోజక వర్గ షేక్ పేట డివిజన్ కూడలిలో గల కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరము ప్రచార సరళిని మొదలు పెట్టారు. భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ రథసారథి పట్లొల్ల కార్తీక్ రెడ్డితొ పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.జూబిలీహిల్స్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి పార్టీ అధిష్టానం మాగంటి సునీత గోపినాథ్ ను అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందని భరిమెజారిటితో సునీత గోపినాధ్ గెలిపించాలని ఓటర్లను కార్తీక్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి పేద మధ్యతరగతి సామాన్య ప్రజల్ని కరెంటు బస్సు చార్జీలు పెంచి నడ్డి విరుస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీలను దొంగల తొక్కిందని ఏ ముఖం పెట్టుకొని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందో చూద్దామని ఆయన సవాల్ విసిరారు. ఎట్టి పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సునీత మాగంటి గోపీనాథ్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎక్కడికక్కడ చిదరించు కుంటున్నారని ఇక ఆ పార్టీ అధికారంలోకి రావడం కల్లా అని ఆయన హితువు పలికారు.

# కేసులు ఎత్తివేయాలి

**పత్రికా స్వేచ్ఛను కాపాడాలి**

**ఎపి ప్రభుత్వం సాక్షి ఎడిటర్ పై అక్రమ కేసులు**

**జర్నలిస్టు సంఘాల నిరసన**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో మిర్యాల గూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని పత్రిక స్వేచ్ఛను కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ జర్నలిస్టులు



నినాదాలు చేశారు. అనంతర పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ రాజ్యాంగంలో నాలుగో స్తంభం గా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందన్నారు.

సాక్షి కార్యాలయానికి పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే




ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలి డిమాండ్ చేశారు. అదే విధంగా ఎపిలో సాక్షి టివి ప్రసరాలను కూడా అడ్డుకుంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వాడపల్లి రమేష్. ఎండి అస్లాం. అయుబ్. రంగా శ్రీనివాస్. ఖాజా నాజీముద్దీన్ నామిరెడ్డి నరేందర్రెడ్డి, సునీల్, జంగా లక్ష్మన్, కాతోజు నాగాచారి, రాచకొండ రమేష్, బాలాజీ రావు, కరుణాకర్, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, వెంకన్న, రామకృష్ణ, పుప్పాల యాదగిరి, శేఖర్, వెంకటేశ్వర్లు, హరీష్, తవుఫిక్ రఫీ, ఉమర్ పాల్గొన్నారు.

# బీసీ బందుకు సంపూర్ణ మద్దతు కోరుతూ డిప్యూటీ సీఎంకి వినతి పత్రం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి కలిసి 42% రిజర్వే షన్ కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జరిపే రేపు బందుకు మద్దతు ప్రకటించమని డిప్యూటీ సీఎం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మహిళా విభా గం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం టౌను మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య ఉపాధ్యక్షుడు అమృతం మల్లికార్జున్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కూరపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**టీఎస్జీఆర్ఈఏ**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం నగర రెండవ పట్టణ రోటరీ నగర్ పెన్షనర్ల సమావేశము అధ్యక్షు లు పి బసవరావు అధ్యక్షతన జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో గల సబ్ ట్రెజరీ కార్యాలయంలో వెళ్లాలంటే ఎంతో ఇబ్బందికరంగా ఉన్నదని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం లేదా పాత మున్సిపల్ కార్యాలయంలోనికి మార్చాలని



కలెక్టర్ కీ విజ్ఞప్తి చేశారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు పాల్గొన్నారు అనంతరం ఖమ్మం నగర రోటరీ నగర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి బసవరావు ప్రధాన కార్యదర్శిగా ఉప్పుగండ్ల వెంకటేశ్వరరావు ఆర్థిక కార్యదర్శిగా కే భాస్కర్ రెడ్డి సహాధ్యక్షులుగా వీజీకే మూర్తి ఉపాధ్యక్షులుగా వి మోహన్దాస్ వై జులి యమ్మ సహాయ కార్యదర్శిగా జై గురవయ్య ఆర్గనై జింగ్ కార్యదర్శిగా సిహెచ్ సత్యనారాయణ ప్రచార కార్యదర్శిగా దొడ్డ కృష్ణారావు జిల్లా కౌన్సిలర్స్ గా ఎన్ వెంకటపతి రాజు కే వెంకటాచార్యులు బి బుజ్జి బాబులను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఎన్నికల అధికారిగా రాయల వెంకటనారాయణ పరిశీలకులుగా ఎస్ పూర్ణచంద్రరావు వ్యవహరిం చారు.ఈ సమావేశంలో సీనియర్ సంఘ నాయకులు సత్యనారాయణ సి బాబురావు జహీరుద్దీన్ వాసిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నబత్తిని లక్ష్మమ్మను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ శ్రీరామ్ నగర్ 28వ వార్డు కి చెందిన చెన్నబత్తిని లక్ష్మమ్మ (65) అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రి నందు చికిత్స చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కి తెలియజేయగా వరంగల్ క్రాస్ రోడ్ లోని శ్రీరామ్ నగర్ నందు గల వారి నివాసం కి వెళ్లి బియ్యం నిత్యావసర సరుకులు అందించి వారిని వారి కుటుంబాన్నీ పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న సుంకర భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి

### కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు నేత గౌతంరెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** గుండెపోటుతో మృతి చెందిన ఆశా కార్యకర్త అరుణ జ్యోతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. శుక్రవారం అరుణ జ్యోతి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశ కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు. దాని ఫలితంగా చనిపోతున్న ఆశా కార్యకర్తల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. తక్షణమే ఆశ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సిఐటియు నాయకులు బ్రహ్మాచారి, ఆశా కార్యకర్తలున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు వివాహ ఆహ్వాన పత్రికను చేసిన సబితా ఇంద్రారెడ్డి.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** తన సోదరి కుమారుడు, వేమిరెడ్డి నర్సింహారెడ్డి కూతురు వివాహానికి హాజరు కావాలని మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు టి, హరీష్ రావు కి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే, పి. సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,చక్రధర్ రెడ్డి( రాజు ) తదితరులు ఉన్నారు

# కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

### మొక్కజొన్న, వరికొనుగోలు కేంద్రాల ప్రారంభం

### జిల్లా డిసిఓఅధికారి శ్రీనివాస్






**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో మోర్తాడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిది గా జిల్లా సహకార సంఘం కేంద్రం జిల్లా అధికారి శ్రీనివాస్, కమ్మర్ పెల్లి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ బుచ్చయ్య, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పల అశోక్, ఏఎంసి డైరెక్టర్లు బద్దం మైపాల్, ఎండి నవీదు, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, పలువురు కాంగ్రెస్ నాయకులు, సొసైటీ కార్యదర్శి కాశీరాం, సొసైటీ సిబ్బందిలు పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, వరికి కొనుగోలు కేంద్రం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార పరపతి సంఘం కేంద్రం జిల్లా అధికారి డి సి ఓ.శ్రీనివాస్, మాట్లాడుతూ, జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, జిల్లా వివిధ శాఖల అధికారుల తో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించడంతో, మొట్టమొదటిసారిగా మోర్తాడ్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అంతేకాకుండా ప్రభుత్వ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 26,మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా డి సి ఓ. అధికారి శ్రీనివాస్ తెలిపారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా వరి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 650, వరి కొనుగోలు కేంద్రాలను ఐకెపి, సొసైటీ ల ఆధ్వర్యంలో రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా వరికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, వరి కొనుగోలు కేంద్రాలలో, మొక్కజొన్న కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా డి సి ఓ శ్రీనివాస్ తెలిపారు.

## గవర్నర్ నిరంకుశ వైఖరి, అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపాయింట్మెంట్ కోరిన ఇచ్చి చివరి నిమిషంలో రద్దు చేసుకోగా దానిని నిరసిస్తూ రాజభవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అపాయింట్మెంట్ కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు.శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు అరుణ, ఉర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు పాల్గొన్నారు.

## కల్మలచెరువు వాసుకి బంగారు నంది అవార్డు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి..** మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తున్న డాక్టర్ పగడాల శ్రీనివాస్ ప్రతిష్టాత్మకమైన బంగారు శివ నంది అవార్డుకు ఎంపికయ్యారు. నవంబర్ 1వ తేదీన హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరగనుంది.విశ్వ జనని ప్రతిభ పురస్కారం ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం నిర్వహించిన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభావంతులైన వ్యక్తులలో ఎ డాక్టర్ శ్రీనివాస్ ఎంపికయ్యారు. మారుమూల గ్రామం నుంచి విద్యుత్ శాఖలో ఉద్యోగిగా సేవలందిస్తూ అనేక సృజనాత్మక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.

గతంలో ఆయనకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, జాతీయ అవార్డు, అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పలు గౌరవాలు లభించాయి. మరోసారి రాష్ట్రస్థాయి బంగారు నంది అవార్డు అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని డాక్టర్ పగడాల శ్రీనివాస్ తెలిపారు.ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల చైర్మన్ బ్రహ్మానందం ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బంగారు నంది అవార్డుకు ఎంపికైన శ్రీనివాసును పలువురు అభినందించారు

# గవాయిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### జగిత్యాల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి





**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :** చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏంటని దాడి ఘటనను సుమోటోగా స్వీకరించి, నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని జగిత్యాల తహసీల్దార్ కార్యాలయాన్నీ ముట్టడించారు. భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ కీ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిజేపై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు

ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె అనిల్ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు సీనియర్ నాయకులు నక్క సతీష్ నియోజకవర్గ ఇంచార్జి బొల్లరపు దివాకర్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, విద్యార్థులు, నవీన్, రాజేష్, పవన్, కల్యాణ్, రాజు, శశి, వంశీ, అనిల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గావాయి మీద జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యంపై జరిగినట్టే

**అక్టోబర్ 27న దళిత ఆత్మగౌరవ మహా ర్యాలీ**

**దళితుడు కావడం వల్లే గవాయిపై దాడి**

**రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందని ఆవేదన**

**దేశవ్యాప్తంగా దళితుల ఐక్యత అవసరం**

**ప్రపంచ దళిత సమాజం ఉద్యమానికి సిద్ధం కాండి**

**ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపెల్లి సోమశేఖర్ మాదిగ**



**నాగారం అక్షిత న్యూస్ :-** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, ఎమ్మెస్ఎఫ్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపెల్లి సోమశేఖర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి దళితుడు కావడం వల్లే దాడి జరిగిందని, గవాయి పై జరిగిన దాడి వ్యక్తిగతం కాదు, ఇది భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, దళితుల ఆత్మగౌరవం మీద జరిగిన దాడి అని అన్నారు. దేశంలో దళిత సమాజం ఎదగడం, అగ్రవర్ణాల ఆధిపత్యం తగ్గడం కొందరికి జీర్ణించుకోలేని విధంగా ఉందని, గవాయిపై దాడి జరిగిందని తెలిపారు. దేశ అత్యున్నత న్యాయ పీఠంపై దళితుడు కూర్చోవడం అగ్రవర్ణాలకు ఇష్టం లేదని, కానీ ఇదే దళిత సమాజం యొక్క చారిత్రాత్మక విజయం, ఈ విజయాన్ని భయపడే అగ్రవర్ణాలు ఇప్పుడు ద్వేషంతో వ్యవహరిస్తున్నాయని తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటివరకు ఎటువంటి కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. సాధారణ కేసులను సుమోటగా తీసుకునే సుప్రీంకోర్టు, పోలీసు వ్యవస్థలు గవాయి విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నాయని ప్రశ్నించారు. దుండగుడిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే దేశవ్యాప్తంగా దళిత సమాజం ఆందోళన చేయడం తప్పదని హెచ్చరించారు. ఈ దాడికి కేవలం ఒక వ్యక్తి పైనే కాదు, అది రాజ్యాంగ విలువలపై, సమానత్వ సూత్రాలపై జరిగిన దాడి అని, దీనిపై రిటైర్డ్ న్యాయమూర్తుల చేత స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశంలో దళితుల ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ముందుకు వస్తున్న ఆవేశం, ఆవేదన, ఆత్మగౌరవంతో పోరాడే నాయకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా దళిత సమాజం ఐక్యంగా కదిలే సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈనెల 27న హైదరాబాదులో జరగబోయే దళిత ఆత్మగౌరవ మహా ర్యాలీని విజయవంతం చేయాలని దళిత సమాజానికి పిలుపునిచ్చారు. గవాయిపై జరిగిన దాడి చూసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దళిత సమాజం ఆగ్రహంతో ఉందని ఇప్పుడు ప్రతి దళితుడు ఉద్యమ శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, ఈదుల యాదగిరి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు వంగాల వెంకటేష్ మాదిగ, ఎంఎస్పి నాయకులు చిప్పలపల్లి నరసయ్య మాదిగ, మహిళా నాయకురాలు తడకమళ్ళ సముద్ర మాదిగ, పేరాల గోపి మాదిగ, వంగూరి బాలరాజు మాదిగ, మల్లెపాక సుధాకర్ మాదిగ, పాల్వాయి మల్లేష్ మాదిగ, నరాల నరేష్ మాదిగ, చిప్పలపల్లి సోమనర్సయ్య మాదిగ, అంజి, బన్నీ, ధనంజయ్, విక్రమ్, ప్రసాద్, పరుశరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్, మహేష్ గౌడ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట్ రవి, కాంగ్రెస్ నాయకులు పడిగెలప్రవీణ్, సల్లూరి గణేష్, గుడిసె అంజమ్మ, నూకల బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, గోపిడి లింగారెడ్డి, నరేందర్, శైలేందర్, సింగి రెడ్డి శేఖర్, కొమ్ముల రవీందర్, నాగరాజు, పూజారి శేఖర్, సింగిరెడ్డి ప్రతాప్, నరేందర్, ఆల్ గుడ్ రంజిత్, వేములవాడ జగదీష్, దూలూరు కిసాన్, సుంకరి గంగాధర్, కప్పదండి అశోక్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గతంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారని, ప్రస్తుతము రాష్ట్ర సీఎం. రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కేంద్రానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేయడం పట్ల వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, వ్యవసాయ కళాశాల మంజూరు చేయడం పట్ల కమ్మర్పల్లి మండల ప్రజల తరపున, వ్యవసాయ కళాశాల విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి...** ఈరోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలోక్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు ను ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. జ్వరము, రెండు వారాల నుంచి దగ్గు,మరియు తేమడ లో రక్తం పడటం, బరువు తగ్గిపోవడం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్, సెక్రటరీ, ఏఎన్ఎం కవిత ఆశా కార్యకర్తలుఆశా కార్యకర్తలు కోటేశ్వరి, ఉమా సైదమ్మ, అంజమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి మద్దతు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణా లో రేపు తల పెట్టిన బీసీ 42% రిజర్వేషన్ కు మద్దతు గా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. బీసీ నాయకులు తో సమావేశంలో రాష్ట్ర నాయకులు బంద్ కు పూర్తి మద్దతు పార్టీ నుండీ ఉంటుందిని వెల్లడించారు. ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు స్వర్ణసుబ్బారావు పసుమర్తి శ్రీనివాస్ రేపటి బంధు కు కార్యకర్తలు బంద్ లో పాల్గొని అభిమానులు బంద్ ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# బందుకు పూర్తి మద్దతు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు పూర్తి మద్దతు ఇస్తామని మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందుకు ఊరు వాడ కదలాలని మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ బీసీ ముఖ్య నేతలు అన్నారు.బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో నాయకులు అన్నబిమోజు నాగార్జునచారి, మట్టపల్లి సైదులు, చిర్ర మల్లయ్య, బాల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ , ఎండి షోయబ్, కనకయ్య ,నాగయ్య, పిసికే ప్రసాద్ నాగేశ్వరరావు, రఫీ, నాగార్జున, సైదాచారి, ఈశ్వరచారి, నాగరాజు, సత్యనారాయణ, రవి, శీను, కొండారపు అంజన్ రాజు, చిరంజీవి, పందిరి వేణు, సాయన్న, దోనేటి సైదులు, జంజీరాల నాగరాజు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జెస్టిస్ బి ఆర్ గవాయి మీద దాడి అమానుషం.ఏమ్మార్పియస్




**రాజేంద్రనగర్అక్షిత ప్రతినిధి:** భారత అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జెస్టిస్ బి ఆర్ గవాయి మీద దాడి జాతి మీద జరిగినగా నిరసిస్తూ ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు లో భాగంగా రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు,దళిత సంఘాల నాయకులు,ఈ కారిక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఎమ్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్ రావు మాదిగ మాట్లాడుతూ....సుప్రీం కోర్టు చీఫ్ జెస్టిస్ బి ఆర్ గవాయి మీద జరిగిన దాడి భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా మేము భావిస్తున్నాము అని ఆరోపించారు.అలా దాడి చేయడాని తీవ్రంగా కండిస్తూ దాడి చేసిన వారి పై చట్టరిత్యా కఠిన శిక్ష వేయాలని ఎమ్.ఆర్.ఎ .ఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆరోపించారు.ఈ కారిక్రమములో పోతురాజు యాదయ్య మాదిగ,నాన్నగారి రాంచందర్ మాదిగ,లింగని కృష్ణ మాదిగ,శ్యామల జగదీశ్వర్( జ్యోతి అన్న), పోయిల జీవన్ దాస్,మంగలారం శ్రీనివాస్, శ్యామల గంగాధర్,గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం ,వీర్లపల్లి నవీన్,ఎ. మహేందర్,లేవిరాజ్,నాని, చంద్ర శేకర్, జోగి శ్రీనివాస్,జోగి శేఖర్,అనిల్ కుమార్,ఎ. బాబురావు, వెంకటరమణ,నరేష్,నవీన్,కరన్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# భద్రతా ప్రమాణాలతో వ్యాపారం నిర్వహించుకోవాలి

### వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, అక్షిత బ్యూరో:** భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ విక్రయదారులకు సూచించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయ దారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా త ప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుండి అనుమతి



పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవనాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్పని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వా రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని. అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టాస్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని. ఎవరైన అనుమతులు లేకుండా బానాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు స మాచారం ఇవ్వండని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా వుండాలని. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుండామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశం లో డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, , జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, రేమాండ్ బాబు,శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవి, ఈ, ఎస్పీ శుభంతో పాటు ఏసీపీ జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావులు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు

# “సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి “

### సిజెఐ పై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా.

### ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను మాదిగ.

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ మాదిగ డిమాండ్ చేశారు. ఈరోజు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈనెల 7వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహం కారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే



దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ , ఎస్టీ , బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలు కుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ ... ? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో ... ?? సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.అనంతరం సుప్రీంకోర్టులో సీ జే ఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తి తో కూడిన వినతి పత్రాన్ని తిరుమలగిరి మండల తాహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కందుకూరి లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, కందుకూరి పరుశు రాములు, పానుగంటి శీను తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్లపై పోలీసు నిఘా

**మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి**

**అసాంఘిక కార్యక్రమాలకు తావులేదు**

**ముద్ర, రేవ్ పార్టీలకు అనుమతించం**

**ఆదాయ వనరులను దెబ్బ తీసుకోవద్దు**

**రిసార్ట్, ఫామ్ హౌస్ యాజమానుల అవగాహన సదస్సు**




**రంగా రెడ్డి, అక్షిత ప్రతినిధి :** ఫామ్ హౌస్లపై పోలీసు నిఘా ఉంటుందని మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి అన్నారు. వాటిలో అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు తావులేదన్నారు. వీటిని అతిక్రమించి తల నొప్పులు తెచ్చుకోవద్దని సూచించారు. ముద్ర, రేవ్ పార్టీలకు అనుమతించబోమన్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అధ్యక్షతన రిసార్ట్, ఫామ్ హౌస్ యాజమానుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహేశ్వరం డీసీపీ పరిధిలో క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించాలని చూస్తే నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్ట్, ఫామ్ హౌస్ ల పూర్తి వివరాలు సేకరించడం జరిగిందన్నారు.ఫామ్ హౌస్, రిసార్ట్ ల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనరేట్ సైట్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. నగర శివారుల్లో రిసార్ట్, ఫామ్ హౌస్ లలో అత్యధికంగా ముద్ర, రేవ్ పార్టీలు జరుగుతున్నవున్నారు. అలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారించేందుకు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. ఫామ్ హౌస్, రిసార్ట్ లపై త్వరలోనే రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సైటును ఏర్పాటు చేస్తున్నామన్నారు. రిసార్ట్, ఫామ్ హౌస్ లలో నిర్వహించే దావత్ లకు సంబంధించే ముందు అనుమతులు తీసుకున్న తర్వాతనే అద్దెకు ఇచ్చే విధంగా యజమానులు సహకరించాలని తెలిపారు. వీటిలో జరిగే వీకెండ్ ఇతర కార్యకలాపాల సందర్భంగా మద్యం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వాడకాన్ని నిరోధించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు ఒకదాని పేరుతో తీసుకొని మరో రకమైన కార్యకలాపాలు నిర్వహించే వారిపై సైతం యజమానులు దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఇతర దేశాల మద్యం సరఫరా అయ్యే ప్రమాదం లేకపోలేదని సూచించారు. ఇది చట్ట ప్రకారం నేరమన్నారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను ఇలాంటి కార్యకలాపాలు దెబ్బతీస్తాయని గుర్తు చేశారు. రిసార్ట్ లో పరిమితికి మించి సమీకరణ జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ మద్యం సేవించాలనుకునే సందర్భంలో ఎక్సైజ్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతులు పొంది ఉండాలని గుర్తు చేశారు. ముద్ర, రేవ్ పార్టీల వంటివి నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు రిసార్టు, ఫామ్ హౌస్ యజమానులు సైతం బాధ్యులను అవుతారని చెప్పారు. అంతే కాకుండా వీటిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న యజమానులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం లేకపోలేదని సూచించారు. కుటుంబ సమేతంగా నిర్వహించే పార్టీల సైతం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇలాంటి పార్టీలు జరుగుతున్న సందర్భంలో సంబంధిత పోలీస్ స్టేషన్లో తప్ప సరిగా యజమానులు సమాచారం ఇవ్వాలని గుర్తు చేశారు.క్రైమ్ రేటు తగ్గించడంతో పాటు, రౌడీ షీటర్స్, డ్రగ్స్, గంజాయి నిరోధించే ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. రిసార్టో అద్దెకి ఇచ్చే తరుణంలో తప్పనిసరిగా నిర్వాహకుల గుర్తింపు కార్డులను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రిసార్టు, ఫార్మ్ హౌస్ ల పరిధిలో తప్పనిసరిగా సీసీ కెమెరాల ఏర్పాటు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతను కాపాడడం మనందరి బాధ్యతన్నారు. హెల్మెట్ లేకుండా, మద్య సేవించి, వేగంగా డ్రైవింగ్ చేయడం నేరమన్నారు. తమ కుటుంబాలకు రోధన మిగిలించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మహేందర్ రెడ్డి, సత్యనారాయ, రవి కుమార్, నందీశ్వర్, వేణు గోపాల్ తదితరులున్నారు.



## బంద్‌తో ప్రభుత్వాలు దిగిరావాలి

**కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** శనివారం 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు నిర్వహించనున్న బంద్ ను విజయవంతం చేయాలని కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్ అసోసియేషన్ బాధ్యులు ఎస్ డి ఎల్ సి ఈ లోని పూలే విగ్రహాల ముందు నిరసన వ్యక్తం చేసీ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ  బీసీ రిజర్వేషన్ సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు ఉద్యోగులు వ్యాపారస్తులు మేధావులు కార్మిక వర్గాలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు బందును విజయవంతం చేసి బీసీలకు రావాల్సిన 42 శాతం సాధించడానికి సహకరించాలని కోరారు.  ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు బిసి టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య బిసి టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ డాక్టర్ విజయ్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ డాక్టర్ రాధిక డాక్టర్ మల్లేష్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మోగిన ఎన్నికల ప్రచార భేరి.




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** ప్రతిష్టాత్మకమైన జూబ్లీహిల్స్ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపు కోరుతూ అధిష్టానం భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్ర నగర్ నియోజకవర్గ రథసారథి పట్లొల్ల కార్తీక్ రెడ్డికి బూత్ నంబర్ 24 నుండి 30 వరకూ ఎన్నికల ప్రచార బాధ్యతలని అప్పచేప్పడం జరిగినది.అందులో భాగంగా బూత్ నంబర్ 29 కి చెందిన అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన స్థానిక నాయకులు రాములు, వెంకటేశ్ లతొ పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, శ్రీనివాస్, వెంకటేశ్ తది తరులు ఉన్నారు.ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బాకీ కార్డులను పంచుతూ బి ఆర్ ఎస్ పార్టీని అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ వ్యవసాయ వాస్తవాలపై కార్యశాల

**ఆరు నేపథ్య రంగాలలో 15 పరిశోధనా పత్రాల**

**సమర్పణ పాల్గొన్న ప్రముఖ ప్రొఫెసర్‌లు**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** భారతీయ సామాజిక శాస్త్ర సంఘం (ఐఎస్ఎస్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు: విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు'అనే అంశంపై రెండు రోజుల యువ స్కాలర్ల కార్యశాలను అక్టోబర్ 16-17 తేదీలలో నిర్వహించారు. ఐఎస్ఎస్ అధ్యక్షురాలు, జేఎన్ యూలోని మాజీ సోషియాలజీ ప్రొఫెసర్ మైత్రేయీ చౌదరి ఆన్ లైన్ లో స్వాగత ప్రసంగంతో శ్రీకారం చుట్టుకున్న ఈ కార్యశాలలో సోషియాలజీ విభాగ అభివృద్ధి,దాని ఔచిత్యాన్ని యువ స్కాలర్లను పెంపొందించడంలో ఐఎస్ఎస్ పాత్రను ప్రతిబింబించారు.హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి భారతదేశంలో గ్రామీణ,వ్యవసాయ పరివర్తనలపై లోతైన అవగాహనతో కూడిన వ్యాఖ్యలతో ఈ వర్క్ షాపును ప్రారంభించారు.ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాదు,



జేఎన్ యూ,ఢిల్లీ విశ్వవిద్యాలయం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం,బ్రెజిల్ లోని యూఎఫ్ఎబీసీ వంటి ప్రముఖ సంస్థల నుంచి 15 మంది పరిశోధనా స్కాలర్లు ఆరు నేపథ్య రంగాలలో పత్రాలను సమర్పించారు.ఈ సెషన్లలో బెంగళూరులోని ఫౌండేషన్ ఫర్ ఆగేరియన్ స్టడీస్ నుంచి డాక్టర్ అరిందం దాస్ ప్రాజెక్టు ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ ఇన్ ఇండియా (పీఏఆర) పై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు.'గ్రామీణ, వ్యవసాయ మార్పును అర్థం చేసుకోవడం',గ్రామీణ, వ్యవసాయ సంక్షోభం, ప్రతిఘటనను అర్థం. చేసుకోవడం'అనే రెండు ఆలోచింపజేసే ప్యానెల్ చర్చలలో ప్రొఫెసర్ సురీందర్ జోధా,(జేఎన్ యూ), ప్రొఫెసర్ మనీష్ ఠాకూర్ (ఐఐఎం కోల్ కతా),ప్రొఫెసర్ బి.బి. మొహంతి (పాండిచ్చేరి విశ్వవిద్యాలయం),ప్రొఫెసర్ ఆర్.రామకుమార్ (టీఐఎస్ఎస్, ముంబై),ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్ (హైదరాబాదు విశ్వవిద్యాలయం),డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి (స్వతంత్ర పరిశోధకురాలు,మహిళా కిసాన్ అధికార్ మంచ్ సభ్యురాలు) వంటి ప్రముఖులు పాల్గొన్నారు. సోషియాలజీ విభాగం సమన్వయకర్త డాక్టర్ అవినాష్ తన వందన సమర్పణలో,విభిన్న దృక్కోణాల ద్వారా గ్రామీణ, వ్యవసాయ అధ్యయనాలతో నిరంతర అనుసంధానం కావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ సహ-సమన్వయంలో సాగిన ఈ కార్యశాల యువ పరిశోధకులకు ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న గ్రామీణ,వ్యవసాయ వాస్తవాలతో విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగపడింది.

# ఘనంగా రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సమావేశం

**పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు**

**పలు అంశాలపై విస్తృత చర్చ**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యావర్గ సమావేశం శుక్రవారం రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు ఐ డి ఓ సి కలెక్టరెట్ కార్యాలయం కొంగరకాలన్ నందు జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామారావు అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి సమావేశాన్ని ప్రారంభించగా, ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అందరు పాల్గొన్నారు. పలు అంశాలపై విస్తృత చర్చ జరిగిన అనంతరం క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. రంగారెడ్డి జిల్లాలో గెజిటెడ్ అధికారుల సభత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలో పూర్తి చేయాలని తీర్మానించడమైనది. ఐడిఓసి కలెక్టరెట్ కార్యాలయం, కొంగరకాలన్ నందు పనిచేస్తున్న ఉద్యోగులకు ఇంటి అద్దె భృతి 24 శాతానికి పెంచాలని, త్వరలో మధ్యాహ్నం భోజన విరామములో నిరసన కార్యక్రమం చేయాలని తీర్మానించడమైనది. పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని మరియు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరణ చేయాలని తీర్మానించడమైనది. తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం, రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ కార్యక్రమాలకు సంఘం భవనానికి స్థలాన్ని కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ ను మరొక్కసారి కలిసి విజ్ఞప్తి చేయాలనీ తీర్మానించడమైనది. రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నాము. కావున అందులో రంగారెడ్డి జిల్లా అధికారులను త్వరగా మెంబెర్స్ గా చేర్పించాలని తీర్మానించడమైనది. జిల్లా లోని అన్ని డివిజినల్ మరియు మండల కేంద్రాలని సందర్శించి తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు, హౌసింగ్ సొసైటీ మెంబర్స్ గా చేర్పించాలని తీర్మానించడమైనది. 2026 డైరీ,క్యాలెండర్ కోసం యాడ్స్ ను సేకరించి 5 జనవరి 2026 లోపుగా డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయాలని తీర్మానించడమైనది. తెలం గాణా గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రాబోయే రోజులలో జరిగే కార్యక్ర మలకు ఎప్పుడు పిలుపునిచ్చిన రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారులు సిద్ధంగా ఉండాలని తీర్మానించడమైనది. నవంబర్ 2025 లో రిటైర్ కాబోయే అసోసియేట్ ప్రెసిడెంట్ పిసి వెంకటేష్ ను ఘనంగా సన్మానించాలని తీర్మానించడమైనది. ఈ కార్యవర్గ సమావేశం లో అసోసియేట్ అధ్యక్షుడు పిసి వెంకటేష్, సహా అధ్యక్షులు నూతనకంటి వెంకట్, అలివేలు, బాలరాజు గౌడ్, జాయింట్ సెక్రటరీలు నాగేశ్వరావు, మహేశ్వరి, సైదమ్మ, శాంతిశ్రీ, మాసూద్ అలీ మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఎన్ఎస్ఎస్ సేవలు మరువలేనివి

**మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం రాయపోలు, మంద గూడెం గ్రామంలో శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది ఏడు రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల పాఠశాల ప్రాంగణంలో పేరుకు పోయిన రేకు కంపచెట్లను తొలగించడం జరిగింది. మరుగు దొడ్లకు పక్కన పేరుకుపోయిన చెత్తచెదారములను తొలగించడం జరిగింది. అలాగే పెద్దపెద్ద రేగి చెట్లను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా శుక్రవారం పోలీస్ షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది . షీ టీం అధికారి అయిన ఎల్లమ్మ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల వాతావరణం పరిశుభ్రపరచటంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పడిన శ్రమను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ కొనియాడారు. అదే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ అలివేలు జాతీయ పతాకం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగము అధికారులు డాక్టర్ ఎస్ రమేష్, డాక్టర్ రాకేష్ భవాని,గ్రామ మాజీ సర్పంచ్ బల్వంత రెడ్డి, మాజీ ఎంపిటిసి, రాష్ట్ర కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షుడు మాంకాల దాసు, గ్రామ పెద్దలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇందిరా అనాధ వృద్ధాశ్రమమునందు వస్త్రపంపిణి మరియు అన్న ప్రసాదం పంపిణీ చేసినవికాస తరంగిణి సభ్యులు.



**అక్షిత న్యూస్ మునగాల** శ్రీశ్రీశ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవ సందర్భంగా అట్టి ఆశ్రమమునందు వస్త్ర సమర్పణ మరియు ప్రసాద సమర్పణ చేయుట జరిగినది ఇట్టి కార్యక్రమమునకు సహకరించిన దాతలు నాగు బండి లక్ష్మయ్య హైమావతి సూరి రాఘవరావు పద్మావతి నాగు బండి రంగా జ్యోతి గుండా నాగమణి హర్నాధ బాబు గార్లు తదితరులు వికాస తరంగాణి కోదాడ శాఖ ద్వారా సమర్పించినారు ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలని మానవులతో పాటు సకల జీవుల పట్ల సేవా భావం కలిగి ఉండాలని చిన్న జీయర్ స్వామి వారి పుట్టిన రోజు సందర్భంగా ఇలా ఆశ్రమం లో ఉన్న అనాధలకు.వృద్ధులకు మానసిక వికలాంగులకు. ఇలా వస్త్ర పంపిణీ చేసి అన్న ప్రసాదం వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో మా వికాస తరంగణి ద్వారా ఆశ్రమానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారుఇట్టి కార్యక్రమంలో. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ. యలమంచిలి శ్రీనివాసరావు కోయ శ్రీనివాసరావు. కోదాటి గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీల రాష్ట్ర బంద్‌కు తెలంగాణ దూదేకుల సంఘం సంపూర్ణ మద్దతు

**దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీసీల రాష్ట్ర బంద్ కు తెలంగాణ దూదేకుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్ ప్రకటించారు. నిన్న ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూరు బాష దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లుగా వారు తెలియజేశారు.

**ఫకీర్ సాహెబ్ వర్ధంతి సందర్భంగా అన్నదానం**

తెలంగాణ దూదేకుల సంఘం వ్యవస్థాపకులు షేక్ ఫకీర్ సాహెబ్ వర్ధంతి సందర్భంగా ఇల్లందు రోడ్డులో గల మదర్ తెరిసా మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫకీర్ సాహెబ్ దూదేకుల సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర నాయకులు తుటికుంట్ల హుస్సేన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలపురం మీరా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి ఫేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ ఆన్వర్ పాషా జిల్లా జాయిట్ సెక్రటరీ షేక్ సిద్దిక్ షేక్ సిద్దు ఖమ్మం నగర నాయకులు శేఖర్ రంజాన్ గోపాలపురం మధిర నియోజకవర్గ షేక్ ఖుదా పీర్ కామేపల్లి మండలం బిక్కన్ సాహెబ్ వైరా మండలం నుండి షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు తనిఖీ బృందాలు కాదు శ్వాషిత ఉద్యోగులను నియమించండి.

**డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ...**




**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల తనిఖీల కొరకు తనిఖీ బృందాల పేరుతో ఏర్పాటు చేస్తున్న ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలని వీరి స్థానంలో ఎంఈఓ లను డిప్యూటీ ఇఓ ,డిఇఓ లను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి కిష్టయ్య ఉపాధ్యక్షులు బాకీ చంద్రభాను కార్యదర్శులు ఎనగందుల మనీష్ కుమార్ దేవర మల్లయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిని మెరుగుపరచడానికి ఉపాధ్యాయులని తరగతి గదులకు పరిమితం చేయాల్సినటువంటి పరిస్థితుల్లో పాఠశాలలకు తనిఖీ బృందాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 168 బృందాలను ఏర్పాటు చేయటం ద్వారా 1473 మంది ఉపాధ్యా యులని బడికి దూరం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం శోచనీయమని వారు అన్నారు. ఇప్పటికే పరిశీలన అధికారులు మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు శాశ్వత ప్రాతిపదికన నియామించకపోవడం మూలంగా పాఠశాలల పరిశీలన రోజుకు తగ్గిపోతూ ఉన్నది. పరిశీలనా అధికారులను శాశ్వత ప్రాతిపదిక నియమించాల్సిన స్థితిలో పాఠశాల పరిశీలన బృందాల పేరుతో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా బోధన చేసేటువంటి ఉపాధ్యాయులకు కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే పరిస్థితి లేదు. ఈ బృందాలలో కూడా పైరవీకారులకి, అధికారులకి అనుకూలంగా ఉండే ఉపాధ్యాయులకు అవకాశాలు ఇచ్చే పరిస్థితులు కూడా ఉన్నాయి. ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ తనిఖీ బృందాల్లో పనిచేయడానికి వెళుతున్నటువంటి వారి స్థానాల్లో మరి కొంతమందిని డిప్యూటేషన్ మీద పంపడం ఇదంతా పాఠశాలలను నిర్వీర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే చూడాలి ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ మీద ఎన్జీవోల యొక్క పెత్తనాన్ని చూస్తున్నాం ప్రతిరోజు ఏదో ఒక ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయుని బడికి దూరం చేస్తూ ఉన్నారు అనేక రకాలైనటువంటి ప్రోగ్రామ్లతో, కాంపిటీషన్స్ తో, డాన్స్ ప్రోగ్రామ్లతో ర్యాలీలతో పాఠశాలలో నడిచే పరిస్థితి కనబడటం లేదు ఈ పరిస్థితుల్లో తనిఖీ బృందాలను నియమించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని కోరారు.